Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
Cell: 93953 85229
86887 83383
hmda GHMC RERA
TC
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
GSTIN : 36AALCT0108J1ZD
CIN : U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 153 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 08 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




## నేడు సీఎం రేవంత్ రెడ్డి
# మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర

- హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకోనున్న సీఎం
- లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోనున్న రేవంత్ రెడ్డి
- సంగెం నుంచి భీమలింగం వరకు సంకల్ప యాత్ర చేయనున్న సీఎం

**శాసనసభ / హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపట్టనున్నారు. ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకుంటారు.(నవంబరు 8) తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.సమీక్ష అనంతరం సంగెం నుంచి మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపడతారు. సంగెం నుంచి భీమలింగం వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్లు పాదయాత్ర చేస్తారు. పాదయాత్రలో భాగంగా మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి సీఎం ప్రసంగిస్తారు.

## రాజీ పడినంత మాత్రాన లైంగిక వేధింపుల
# కేసు రద్దు కాదు





**ఢిల్లీ / శాసనసభ :** లైంగిక వేధింపులకు సంబంధించి సుప్రీం కోర్టు మరో కీలకమైన తీర్పునిచ్చింది. బాధితురాలు, నిందితుడు రాజీ పడినంత మాత్రాన లైంగిక వేధింపుల కేసు రద్దు కాదని స్పష్టం చేసింది.రాజస్థాన్‌లో విద్యార్థినిని లైంగికంగా వేధించారంటూ ఒక ఉపాధ్యాయుని పై నమోదైన కేసును నిందితుడు, బాధితురాలు రాజీ పడినందున కొట్టివేస్తూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం రద్దు చేసింది.నిందితునిపై విచారణ కొనసాగాల్సిందేనని పేర్కొంది.

మిగతా »»2లో

# మల్లారెడ్డికి ఈడీ షాక్
## మెడికల్ సీట్ల అక్రమాలపై నోటీసులు





2

**శాసనసభ / హైదరాబాద్ :** పీజీ మెడికల్ సీట్లు బ్లాక్ చేసి వాటిని అక్రమంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కింద కేటాయించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు కొనసాగుతోంది.దర్యాప్తులో భాగంగా మల్లారెడ్డి మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి సురేందర్ రెడ్డిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. సీట్ల బ్లాకింగ్ వ్యవహారంపై ఆరా తీస్తున్నారు.పలు రికార్డులు,కళాశాల బ్యాంకు స్టేట్‌మెంట్లను పరిశీలిస్తున్నారు.

# సచివాలయానికి వాస్తుదోషం..
## బాహుబలి గేటుపై రేవంత్ సంచలన నిర్ణయం!

2



- తెలంగాణా సచివాలయంలో వాస్తు మార్పులు
- బాహుబలి గేటు శాశ్వత మూసివేత
- ప్రధాన గేటు ముందే తెలంగాణా తల్లి విగ్రహం

## అలాంటి వారిని వదిలిపెట్టాలా?:
# సోషల్ మీడియా పోస్టులపై సీఎం చంద్రబాబు ఫైర్

- మీకూ, మృగాలకు తేడా ఏంటి?
- దుర్మార్గపు ఆలోచనలతో జగన్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు



2

**అమరావతి/శాసనసభ :** ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.దీనికోసం అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్)ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు.పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ ఛార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు.చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు.

## త్వరలో ఆటమ్‌బాంబు
# పేలబోతోంది



**శాసనసభ / హైదరాబాద్ :** త్వరలో ఆటమ్‌బాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మాట్లాడు తూ..''తప్పు చేసిన వాళ్లకు నాటుబాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు..ఆటమ్‌బాంబు పేలబోతోంది.జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారు. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం చుట్టం కాదు.

మిగతా »»2లో

# రూ.లక్షల కోట్లు
## పెట్టుబడులు తెచ్చినందుకు
# నాపై కేసు పెడతారా?

- ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం..
- 'జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా.
- ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి.
- కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది




**శాసనసభ / హైదరాబాద్ :**'' రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?''అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్ని కేసులు పెట్టినా..కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు.

మిగతా »»2లో

# సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా?

2



**శాసనసభ / హైదరాబాద్ :**కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదని భారాస నాయకులు సర్పంచులతో ధర్నాలు, ఆందోళనలు చేయించడంపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు.

## కులగణన సర్వేలో అలాంటి ప్రశ్నలెందుకు?:
# రేవంత్ సర్కారుపై డీకే అరుణ ఫైర్


- ఆస్తులు, అప్పులు, భూములు, ఏ పార్టీ అని అడుగుతున్నారు..
- వ్యక్తిగత ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి ఎందుకు
- కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందని డీకే అరుణ



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే విషయంలో కాంగ్రెస్ సర్కారుపై బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శలు గుప్పించారు.

2లో

# నేను వ్యాపార వ్యతిరేకిని కాదు



**ఢిల్లీ / శాసనసభ :** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ''ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నా. భాజపాలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు.

మిగతా »»2లో

# సోదాల పేరుతో మహిళల గదిల్లోకి పోలీసులు వెళ్లడమేంటి?

**- ఎన్నికల నేపథ్యంలో పాలక్కాడ్ హెూటల్లో ఉంటున్న మహిళా కాంగ్రెస్ నేతలు**

**- హెూటల్‌లోకి బ్యాగుతో వెళ్లిన కార్యకర్త... నల్లధనంగా అనుమానం**



శాసనసభ/ ఢిల్లీ : సోదాల పేరుతో పార్టీకి చెందిన మహిళా నేతలు ఉన్న గదుల్లోకి పోలీసులు ప్రవేశించడం సరికాదని ఏఐసీసీ అగ్రనాయకురాలు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అన్నారు. కేరళలోని వయనాడ్, పాలక్కాడ్ నియోజక వర్గాల్లో మరికొన్ని రోజుల్లో ఉపఎన్నికలు జరగనున్నాయి. దీంతో పలువురు కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లో ఉంటున్నారు. ఓ కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో లోనికి వెళ్లారు. ఇది సీసీటీవీలో రికార్డ్ అయింది. నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే అనుమానాలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ కేరళ ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు హెూటల్‌కు వెళ్లి... సోదాలు నిర్వహించారు. ఈ ఘటనపై ప్రియాంక గాంధీ స్పందించారు. సోదాల పేరుతో అర్ధరాత్రి సమయంలో మహిళలు ఉన్న గదుల్లోకి పోలీసులు వెళ్లడం తప్పు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. మరోవైపు, హెూటల్ నుంచి నల్లధనం తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని బీజేపీ ఆరోపణలు గుప్పిస్తోంది.

## అలాంటి వారిని వదిలిపెట్టాలా?: సోషల్ మీడియా పోస్టులపై సీఎం చంద్రబాబు ఫైర్

అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని.. మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని.. అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని.. కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సీఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.మీకూ, మృగాలకు తేడా ఏంటి?“నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ, మృగాలకు తేడా ఏంటి?భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై సీరియస్‌గా ఆలోచిస్తున్నా. పకడ్బందీగా చట్టం తీసుకొస్తాం. నేరస్థుల కట్టడి చేసేందుకు పోలీసులను సమర్థంగా తీర్చిదిద్దుతాం” అని చంద్రబాబు అన్నారు.దుర్మార్గపు ఆలోచనలతో జగన్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారుఅంతకుముందు విద్యుత్ అంశంపై సీఎం మాట్లాడారు. విద్యుత్ వినియోదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.”1998లో తొలితరం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. 2004 నాటికి అన్ని సబ్‌స్టేషన్‌లు ఆధునీకరించాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 2014లో నేను సీఎం అయ్యాక సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాం. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. ఆధునిక సాంకేతికతతో గ్యాస్ ఆధారిత విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకోవడం గర్వకారణం. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసిన 12 సబ్‌స్టేషన్‌లు, 10 ట్రాన్స్ మిషన్ లైన్ల పనులు ఏడాదిలోపు పూర్తవుతాయి. రూ.1.25లక్షల కోట్ల అప్పు విద్యుత్ రంగంలోనే ఉండటం ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్రంలో 2019 తర్వాత విద్యుత్ విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వం కేంద్రం నిధులు సహా డబ్బులన్నీ దారి మళ్లించేసింది. దుర్మార్గపు ఆలోచనలతో విద్యుత్ ఒప్పందాలను జగన్ రద్దు చేశారు. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్‌కు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32,166 కోట్ల భారం మోపారు” అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేను వ్యాపార వ్యతిరేకిని కాదు - రాహుల్ గాంధీ

ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తా. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి విరుద్ధం. మేనేజిమెంట్ కన్సల్టెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను” అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు.దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై క్లారిటీ ఇచ్చారు

## త్వరలో ఆటమ్‌బాంబు పేలబోతోంది:

రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. తప్పు చేయనివాళు „ ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు” అని వ్యాఖ్యానించారు.వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యానికి 11 నెలలు నిండాయని చెప్పారు.

( మొదటి పేజీ తరువాయి )

## కులగణన సర్వేలో అలాంటి ప్రశ్నలెందుకు?: రేవంత్ సర్కారుపై డీకే అరుణ ఫైర్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా కుల, జనగణన చేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. అయితే, కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందని డీకే అరుణ ఆరోపించారు.ఆస్తులు, అప్పులు, భూములు, ఏ పార్టీ అని అడుగుతున్నారు.. వ్యక్తిగత ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి ఎందుకని డీకే అరుణ ప్రశ్నించారు. ఈ సర్వే దేనికోసమో స్పష్టం చేయాలన్నారు. బీసీ వర్గాలను మోసం చేయడానికే ఈ సర్వే అని విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోవడానికే ఈ సర్వే అని ధ్వజమెత్తారు.కులగణన పేరుతో ప్రజలను పక్కదారి పట్టించడం మోసం చేయడమేనని డీకే అరుణ అన్నారు. బీసీల అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదు.. రాజకీయంగా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన వివరాలు మాత్రమే స్వీకరించాలి. బలవంతంగా వివరాలు స్వీకరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛను హరిస్తుందన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్.. ఎందుకు కులగణన చేయలేదని ప్రశ్నించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెట్టడం సమంజసమా? అని డీకే అరుణ ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటే.. రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన పేరుతో దోచుకోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని డీకే అరుణ అన్నారు. డ్రైనేజీ వెళ్లకుండా ముందు మూసీ చుట్టూ రీటైనింగ్ వాల్ కట్టాలని సూచించారు.ఎల్లుండి నుంచి సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేలో తొలి దశ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రంలో మొదటి రోజు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ ప్రక్రియను నవంబర్ 9న ప్రారంభించి నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటగా ఇంటి నంబరు, అందులో నివసించే యజమాని పేరు నమోదు చేసే ప్రక్రియ సాగింది.ఇందులో ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించగా, వారు శుక్రవారం వరకు ఆ వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఇళ్లు ఉన్నాయో, వాటిలో ఎన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నాయో అనే జాబితా సిద్ధమవుతుంది. అప్పుడు ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాలు సేకరించి నమోదు చేసుకుంటారు.

## గాల్లో తేలిపోయే వార్త వరంగల్‌లో ఎయిర్ పోర్ట్...

ఓరుగల్లు వాసుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించబోతుంది. ఓరుగల్లు వాసుల గగనయాన స్వప్నం త్వరలో సాకారం కాబోతుంది. ఓరుగల్లులోని మామునూరు ఎయిర్ పోర్ట్ కు వేగంగా అడుగులు పడుతున్నాయి.వరంగల్ అభివృద్ధిపై దృష్టి పెట్టిన రేవంత్ సర్కార్ ఈ మేరకు ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.మామునూరు ఎయిర్ పోర్టు స్థల పరిశీలన చేసిన మంత్రి.ఈ క్రమంలో నేడు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావలసిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడారు.ఎయిర్ పోర్ట్ భూ సేకరణ కోసం రైతులతో మాట్లాడిన మంత్రి.ఎయిర్ పోర్ట్ వస్తే స్థానిక ప్రజల జీవితాలు ఎలా మెరుగుపడతాయో చెప్పి, వారిని ఒప్పించారు మంత్రి కొండా సురేఖ. ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు తమ విలువైన భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భూమి కోల్పోతున్న 233 మంది రైతులు, ప్లాట్ ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఇతర భూమి కేటాయిస్తామన్నారు.వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయం.వారు కోరిన విధంగా మౌలిక సదుపాయలైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, ఇతర సదుపాయాలను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తెలంగాణా ప్రభుత్వం ఉందని తెలిపారు. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి స్పష్టం చేశారు.అంతర్జాతీయ విమానాశ్రయంగా మామునూరు ఎయిర్పోర్ట్.వరంగల్ భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రయాణికుల సర్వీసులతోపాటు, కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్టు అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ విమానాశ్రయానికి 150 కి.మీల దూరంలో మరో వాణిజ్య విమానాశ్రయం ఏర్పాటు నిబంధనల మేరకు కుదరదని చెప్పినా, సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని, జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. త్వరలోనే మామునూరు ఎయిర్పోర్ట్ పనులు మొదలు పెడతామన్నారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ షాక్... మెడికల్ సీట్ల అక్రమాలపై నోటీసులు

మరోవైపు కొందరు వ్యక్తులు, ఏజెన్సీలు, పలువురు నీట్ విద్యార్థులతో కలిసి తెలంగాణలోని పలు ప్రైవేటు మెడికల్ కళాశాల్లోని పీజీ సీట్లను బ్లాక్ చేస్తున్నారని కాళోజీ నారాయణ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ వరంగల్‌లోని మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుపైనా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. నీట్‌లో అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలతో ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో సీట్‌ను ఎంచుకున్నట్లు సృష్టించి ప్రవేశాల చివరి రోజు రద్దు చేసుకుంటున్నారు. ఇలా మిగిలిపోయిన సీట్లను మేనేజ్‌మెంట్ కోటా కింద రూ.కోటి నుంచి రూ.2.5 కోట్లకు విక్రయించుకున్నట్లు ఈడీ గుర్తించింది. అయితే, నిబంధనల ప్రకారం చివరి నిమిషంలో సీట్లను రద్దు చేసుకున్నందుకు రూ. 5 లక్షలు కట్టాల్సి ఉంటుంది. విద్యార్థుల పేరు మీద ఏజెన్సీలే కట్టేసినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.ఈ వ్యవహారంపై ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన ఈడీ.. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సహా మొత్తం 16 చోట్ల రెండు రోజుల పాటు సోదాలు చేసింది. సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ రికార్డులు, నగదు లావాదేవీలు, పీజీ, ఎంబీబీఎస్ విద్యార్థులు ఫీజుల కట్టిన వివరాలు సేకరించింది. సోదాల్లో భాగంగానే మల్లారెడ్డి మెడికల్ కళాశాలలో రూ.1.4 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. పీజీ ప్రవేశాలకు సంబంధించి అనుమానాస్పదంగా కనిపించిన మల్లారెడ్డి కళాశాలకు చెందిన బ్యాంకు ఖాతాల్లోని రూ.2.89 కోట్లను ఫ్రీజ్ చేసింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది.

## సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా?: శ్రీధర్‌బాబు

గత ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించడం లేదంటూ పలువురు సర్పంచుల ఆత్మహత్యలకు భారాస నాయకులు కారణం కాదా? అని నిలదీశారు. కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లించకుండా సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు అదే భారాస నాయకులు సర్పంచులతో ధర్నాలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచులకు చెల్లించాల్సిన దాదాపు రూ.1300 కోట్లు దారి మళ్లించి ఇతర అవసరాలకు వాడుకుంది గత ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు సర్పంచులపై దొంగ సానుభూతి కనబరుస్తున్న విషయం ప్రజలకు కూడా తెలుసన్నారు. భారాస నాయకుల తీరు చూస్తుంటే దొంగే దొంగ అని అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.“అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆందోళన చేసి.. సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ఇచ్చారు. అప్పట్లో రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొడుతున్నారని శోకాలు పెట్టిన చరిత్ర భారాస నేతలది. ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికల్లో నిల్చుని సర్పంచులుగా గెలిస్తే వారికి గులాబీ పార్టీ జీవితంలో మర్చిపోలేని బహుమతి ఇచ్చింది. సర్పంచులకు రావాల్సిన బకాయిలను విడతల వారీగా విడుదల చేస్తాం. మాజీ సర్పంచులు ఎవరూ భారాస నాయకుల రెచ్చగొటటే మాటలు నమ్మొద్దు. ధర్నాలు, ఆందోళనలు చేయొద్దు” అని మంత్రి కోరారు.

## సచివాలయానికి వాస్తుదోషం.. బాహుబలి గేటుపై రేవంత్ సంచలన నిర్ణయం!

తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్లపాటు పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యాధునిక హంగులతో తెలంగాణ సెక్రటేరియట్ ను నిర్మించింది. అయితే గత కొంతకాలంగా తెలంగాణ సెక్రటేరియట్లో వాస్తు దోషాలు ఉన్నాయని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.ఈ క్రమంలో రేవంత్ రెడ్డి సెక్రటేరియట్లో మార్పులకు శ్రీకారం చుట్టినట్టు తాజాగా తెలుస్తోంది.తెలంగాణా సచివాలయంలో వాస్తు మార్పులుతెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వాస్తు ప్రకారం మార్పులు జరుగుతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం తూర్పు దిశగా ఉన్న సచివాలయం ప్రధాన మహాద్వారం ఈశాన్యం వైపుకు మార్చడంతో పాటు, అలాగే ఆగ్నేయం వైపు ఉన్న గేటు నెంబర్ రెండు నుంచి ఎన్టీఆర్ గార్డెన్ వైపు ఉన్న గేటు నెంబర్ 4 వరకు నేరుగా వెళ్లేలా రహదారిని ఏర్పాటు చేయనున్నారు.బాహుబలి గేటు శాశ్వత మూసివేత బాహుబలి గేటుగా పిలిచే మెయిన్ గేటును పూర్తిగా మూసివేయనున్నట్టు, ప్రస్తుతం పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. హుస్సేన్ సాగర్ వైపు కూడా మరో కొత్త గేటును పెట్టడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక హుస్సేన్ సాగర్ గేటు నుంచి సీఎం లోపలికి ప్రవేశించి గేటు నెంబర్ మూడు నుండి బయటకు వెళ్లే లాగా డిజైన్ చేస్తున్నారని సమాచారం.ప్రధాన గేటు ముందే తెలంగాణా తల్లి విగ్రహం ఇక సచివాలయ ప్రధాన ద్వారానికి ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వాస్తు ప్రకారం అన్ని పక్కాగా ఉండేలా రేవంత్ రెడ్డి ఆదేశాలతో మార్పులు జరుగుతున్నాయని తెలుస్తుంది. సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడానికి సంబంధించిన పనులకు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. డిసెంబర్ 9వ తేదీన విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు.బాహుబలి గేటును పూర్తిగా మూసివేస్తున్న కారణం ఇదేనా అయితే మెయిన్ గేటు ఎదురుగానే తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన క్రమంలో ఆ గేటు ద్వారా రాకపోకలు జరిపితే ఇబ్బంది కలుగుతుందన్న భావనలోనే బాహుబలి గేటును పూర్తిగా మూసివేస్తున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సెక్రటేరియట్లో తాజాగా చేస్తున్న వాస్తు మార్పుల పైన రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతుంది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రధాన గేటు మూసివేత కాగా గత ప్రభుత్వం తెలంగాణా సెక్రటేరియట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసింది. అయితే సెక్రటేరియట్ వాస్తు ప్రకారం నిర్మాణం జరగలేదని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సెక్రటేరియట్ నిర్మాణం జరిగిన అనతి కాలంలోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చాక వాస్తవానికి ఈ ఏడాది జూన్‌లోనే సచివాలయ ప్రధాన మహాద్వారాన్ని మూసివేశారు.ఇప్పుడు ప్రధాన ద్వారం ఈశాన్యానికి మార్చు ఆ మార్గం గుండా ఎలాంటి రాకపోకలు జరపడం లేదు. ఆ ద్వారాలు తెరుచుకోకుండా మూడు స్టెప్పుల మేర ఇనుప తీగలు చుట్టారు. అయితే ప్రస్తుతం తూర్పు వైపు ఉన్న ప్రధాన ద్వారం అక్కడి నుంచి మార్చి ఈశాన్యం వైపున ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 27అడుగుల ఎత్తు, అంతే వెడల్పు ఉండేలా ఈ గేటును ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం.

## రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?: కేటీఆర్

ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు.“జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, భాజపా ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కారు రేసింగ్‌ను ఏర్పాటు చేశాం.ఫార్ములా-1 రేసింగ్‌ను నిర్వహించేందుకు అనేక దేశాలు పోటీ పడతాయి. అయితే, దానిని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు అంగీకరించకపోవడంతో ఫార్ములా-ఈ రేసింగ్‌కు మొగ్గు చూపాం. ఫార్ములా-1 రేసింగ్ తొలిసారి 1946లో జరిగింది. ఈ రేస్ నిర్వహణకు అనేక దేశాలు పోటీపడతాయి. భారత్‌లో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహించాలని 2003లోనే చంద్రబాబు ఆశించారు. కానీ, నిర్వాహకులు సుముఖత చూపించకపోవడంతో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మళ్లీ నేను వాళ్లతో మాట్లాడాను. అయినా ప్రయోజనం లేకపోయింది. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలతో నిర్వహించే ఫార్ములా-ఈ కారు రేసింగ్ నిర్వహించాం. 1984లో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు దిల్లీలో జరిగాయి. వాటి కోసం రూ.70,608 కోట్లు ఖర్చు చేశారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రభుత్వాలు ఖర్చు చేయడం సర్వసాధారణం. కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది. దాంతో పోల్చుకుంటే ప్రస్తుతం నిర్వహణ వ్యయం దాదాపు పది.. పదిహేను రెట్లు పెరుగుతుంది. కానీ, ఓ మంచి ఉద్దేశంతో హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే.. దానిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోంది. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారు.మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డిపై పెట్టాలి. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారు. అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా?” అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 'రాజీ పడినంత మాత్రాన లైంగిక వేధింపుల కేసు రద్దు కాదు'

రాజస్థాన్‌లోని గంగాపూర్ నగరంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న విమల్ కుమార్ గుప్తా ఒక దళిత బాలికను లైంగికంగా వేధించినట్టు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాధితురాలి స్టేట్‌మెంట్‌ను కూడా నమోదు చేశారు. అయితే విచారణ సందర్భంగా బాధిత బాలిక తల్లిదండ్రులు స్టాంప్ పేపర్‌పై రాసిచ్చిన పత్రాన్ని నిందితుడు సమర్పించాడు.పొరపాటున తాము ఉపాధ్యాయునిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, అతనిపై ఎలాంటి చట్టపరమైన చర్యను తాము కోరుకోవడం లేదని అందులో బాలిక తల్లిదండ్రులు రాసిచ్చారు. దీనిని పోలీసులు కోర్టులో సమర్పించగా, కింది కోర్టు దానిని తిరస్కరించింది. నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం దానిని అంగీకరిస్తూ, అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని ఆదేశించింది.ఈ తీర్పును సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త రామ్‌జీ లాల్ బైర్వా సుప్రీంను ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ జస్టిస్ సీటీ రవికుమార్, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. బాధితులతో రాజీ పడినంత మాత్రాన అతను చేసిన నేరం రద్దయిపోదని పేర్కొంటూ నిందితుడిపై తిరిగి ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించాలని తన తీర్పులో పేర్కొంది.

## లిమ్స్ ఆసుపత్రిలో రోలకు ప్రతి శుక్రవారం ఉచితంగా చూడబడును




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** నేడు 8వ తేదీశుక్రవారం ఇబ్రహీంపట్నం లీమ్స్ హాస్పిటల్ లో చర్మ, సుఖ, కస్మిటాలజీ, ఎలర్జీ, దురద,మొటిమలు,పులిపిర్లు, అన్ని రకాల చెర్మా వ్యాధులకు సంబందించి ,ప్రతి శుక్రవారం లిమ్స్ హాస్పిటల్లో చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ పి ప్రజ్ఞ చే ఉచితంగా చూడబడును. రక్త పరీక్షలకు 10 % డిస్కౌంట్ ఇవ్వబడునని,మిగితా వివరాల కోసం కింది నెంబర్లను సంప్రదించగలరని నిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు .
7337555180
7337555181
7337555182
7675928772.

## సోదాల పేరుతో మహిళల గదిల్లోకి పోలీసులు వెళ్లడమేంటి?

- ఎన్నికల నేపథ్యంలో పాలక్కాడ్ హెూటల్లో ఉంటున్న మహిళా కాంగ్రెస్ నేతలు
- హెూటల్‌లోకి బ్యాగుతో వెళ్లిన కార్యకర్త... నల్లధనంగా అనుమానం



**శాసనసభ/ ఢిల్లీ :** సోదాల పేరుతో పార్టీకి చెందిన మహిళా నేతలు ఉన్న గదుల్లోకి పోలీసులు ప్రవేశించడం సరికాదని ఏఐసీసీ అగ్రనాయకురాలు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అన్నారు. కేరళలోని వయనాడ్, పాలక్కాడ్ నియోజక వర్గాల్లో మరికొన్ని రోజుల్లో ఉపఎన్నికలు జరగనున్నాయి. దీంతో పలువురు కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లో ఉంటున్నారు. ఓ కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో లోనికి వెళ్లారు.ఇది సీసీటీవీలో రికార్డ్ అయింది. నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే అనుమానాలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ కేరళ ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు హెూటల్‌కు వెళ్లి... సోదాలు నిర్వహించారు.ఈ ఘటనపై ప్రియాంక గాంధీ స్పందించారు. సోదాల పేరుతో అర్ధరాత్రి సమయంలో మహిళలు ఉన్న గదుల్లోకి పోలీసులు వెళ్లడం తప్పు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. మరోవైపు, హెూటల్ నుంచి నల్లధనం తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని బీజేపీ ఆరోపణలు గుప్పిస్తోంది.

## కేంద్రం ఇతర దేశాల నుంచి దిగుమతి చేయవద్దు.. రైతులను ఆదుకోండి



**శాసనసభ /హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుంచి పత్తిని దిగుమతి చేయవద్దని, మన దేశంలోనే సరిపడా పత్తి నిల్వలు ఉన్నాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.విదేశాల నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసి రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి డిమాండ్ చేశారు. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించిన మంత్రి.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పలు ప్రారంభోత్సవాలు చేశారు. మల్హర్ మండలంలోని కొండంపేట గ్రామంలో పీఏసీఎస్ వరి ధాన్య కొనుగోలు కేంద్రం, సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం, కాటారం మండలం కేంద్రంలో మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని.. అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని సూచించారు. సన్న రకం ధాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ట పర్యవేక్షణ చేయాలని.. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని పేర్కొన్నారు.సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## పత్తి కొనుగోలు చేయడం లేదని రైతుల ధర్నా





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** చింతపల్లి మండల పరిధిలోని శివ సాయి కాటన్ మిల్లులో పత్తిని కొనుగోలు చేయడం లేదని గురువారం పెద్ద ఎత్తున హైదరాబాదు-నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై వందలాది పత్తి వాహనాలతో రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ తేమ శాతం పేరుతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మిల్లు ఓపెన్ చేయకుండా పత్తి కొనుగోలు చేయకపోవడంతో భారీగా తీసుకువచ్చిన వివిధ పత్తి వాహనాలతో మిల్లు యాజమాన్యంపై ఆగ్రహించి ధర్నాకు దిగారు. సుమారు రెండు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారినందున స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని మీల్లు యాజమాన్యంతో మాట్లాడడంతో ధర్నా సద్దుమనిగింది.

# నేడు యాదాద్రి కి రాక

**పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి దర్శనార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు.**



**యాదగిరిగుట్ట నవంబర్ 07 శాసనసభ :** ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వివరాలను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం వెల్లడించారు. శుక్రవారం యాద్రాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనార్థం కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రికి చేరుకోనున్నారని, ఉదయం 8:45 గంటలకు యాదాద్రికి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకోనున్నారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయాన్ని పరిశీలించనున్నారు.ఉదయం10 గంటలకు యాదాద్రి ఆలయ అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు.గత ప్రభుత్వంలో ఆలయంలో జరిగిన అభివృద్ధి,ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలను సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో తెలుసుకోనున్నారు. అనంతరం వలిగొండ మండలంలోని జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. యాదాద్రి కొండపైన,కొండ కింద భారీ భద్రతా చర్యలను పోలీసులు చేపట్టారు. సీఎం పర్యటన దృష్ట్యా ఇప్పటికే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

## దేశ అభివృద్ధిలో మోడీ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు..



**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ పై బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బై వన్, గేట్ వన్ రాజకీయాలు బీజేపీ పాలనలో ఉండవని అన్నారు. దేశ సంపద ముస్లింలకు మాత్రమే పంచి పెట్టాలనే మూల సిద్ధాంతం కాంగ్రెస్‌ది అని ఆరోపించారు.దేశ సంపదకు ప్రతి పౌరుడు అర్హుడు అనే విధానాలు బీజేపీది.. ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా బీజేపీ రాజకీయాలు చేయదని తెలిపారు. దేశ భక్తి, అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తుంది.. 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో కొనసాగుతుందని లక్ష్మణ్ అన్నారు. దేశం బీజేపీ పాలన వైపుకు చూస్తోంది.. బీజేపీపై ప్రగాఢమైన విశ్వాసంతో దేశ ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం అడ్డదారులు తొక్కే పార్టీ బీజేపీ కాదు.. విలువలతో కూడుకున్న రాజకీయాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. జనవరి చివరి లోపల రాష్ట్ర జాతీయ అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ పూర్తి అవుతుందని లక్ష్మణ్ తెలిపారు.కాంగ్రెస్ ఎంత విషపూరితమైన ప్రచారం చేసినా.. దేశ ప్రజలు మోడీని మూడోసారి గెలుపించుకున్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రజా సంక్షేమ ప్రతిఫలాలు నేడు ఎక్కడ అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు అందుతున్నాయి.. నాటి కాంగ్రెస్ పాలనకు నేటి బీజేపీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు, వన్ నేషన్, వన్ ఎలెక్షన్ సాహసోపేతమైన నిర్ణయాలు అని తెలిపారు. దేశ అభివృద్ధిలో మోడీ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు.. ప్రభుత్వ ఫలాలు కింది స్థాయి ప్రజలకు అందించాలనే తపనతో మోడీ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీకి సంస్థాగత నిర్మాణం ముఖ్యమైనది.. సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉన్నందుకే గుజరాత్ లో గత 20 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నామన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అలాంటి పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణం ప్రతి రాష్ట్రంలో నిర్మాణం జరుగుతుంది.. జరగాలని లక్ష్మణ్ చెప్పారు.మహారాష్ట్ర, జారండ్ లో కచ్చితంగా బీజేపే అధికారంలోకి వస్తుందని లక్ష్మణ్ తెలిపారు. మరోవైపు.. రాహుల్ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా మాట్లాడారని ఆరోపించారు. కులగణన దేశానికి మోడల్ కాదు.. చీటింగ్ అని తెలిపారు. కాంగ్రెస్ బూటకపు మాటలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. సీతారామ్ కేసరి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ కు అధ్యక్షులు కావాలంటే నెహ్రూ అనే తోక కావాలి.. అదే బీజేపీలో సామాన్య పౌరుడు అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని లక్ష్మణ్ అన్నారు. రాజకీయ అవకాశాలు సమానత్వంగా ఇచ్చే ఏకైక పార్టీ దేశంలో బీజేపీనేనని పేర్కొన్నారు. బీజేపీకి పదవులు ముఖ్యం కాదని.. బాధ్యతలు ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల పట్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.. 2040 వరకు వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తెలంగాణలో భవిష్యత్ బీజేపీదేననే లక్ష్యంతో ప్రతి కార్యకర్త ముందుకు వెళ్ళాలని లక్ష్మణ్ సూచించారు.

## బెంగళూరులో హైడ్రా బృందం పర్యటన..పలు ప్రాజెక్టులపై స్టడీ



**శాసనసభ / హైదరాబాద్ :** బెంగళూరులో హైడ్రా బృందం పర్యటిస్తుంది. రెండు రోజుల పాటు బెంగళూరులో హైడ్రా పర్యటన కొనసాగనుంది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు CSR కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను హైడ్రా బృందం స్టడీ చేయనుంది.తక్కువ ఖర్చుతో బెంగుళూరులో కర్ణాటక ప్రభుత్వం 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్షేత్రస్థాయిలో హైడ్రా బృందం పరిశీలించనుంది. ఈ పర్యటనలో రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనుంది హైడ్రా. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్‌పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్పా చెరువులకు పునరుజ్జీవం తీసుకురానుంది హైడ్రా.బెంగళూర్ పర్యటనలో భాగంగా.. కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్ (KSNDMC)ను హైడ్రా బృందం సందర్శించింది. ముందస్తుగా వర్షం సమచారం ప్రజలకు చేర్చడం.. ఎంత మొత్తం వర్షం పడబోతోంది.. వరద ముంచెత్తే ప్రాంతాల వారిని అలర్ట్ చేయడం.. ట్రాఫిక్ జామ్ అలెర్ట్.. ప్రత్యామ్నాయ రహదారులను సూచించే విధానాలపై అధ్యయనం చేసింది. బెంగళూర్ మేఘసందేశం యాప్ పనిచేసే విధానం, ఆప్ ద్వారా ఈ ప్రాంతాల్లో ఎంత మొత్తం వర్షం పడుతోంది.. వరద, ట్రాఫిక్ జామ్, వడగళ్ల వాన ఇలా సమాచారం ఇచ్చే విధానం.. వరద ముప్పు ఉన్న ప్రాంతాలను అప్రమత్తం చేయడం.. వరద కాలువలు ఎంత మొత్తం నీరు వెళ్తోంది.. ఎక్కడ చెత్త పేరుకుపోయింది.. వివరాలను అలర్ట్ చేసే సెన్సార్ విధానంపై అధ్యయనం చేశారు. 20 ఏళ్ల డేటాతో ఎన్ని సెంటిమీటర్ల వర్షం పడితే వరద ముప్పు ప్రాంతాలను అంచనా వేయడం తదితర సమాచారం.. కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌లో వర్షపాతం నమోదు, గాలి వేగం, ఉష్ణోగ్రతల వివరాలు చెప్పే వాతావరణ కేంద్రాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు.

## మేము వచ్చాక ఆ లక్ష్యాలను చేరుకుంటున్నాం..



**శాసనసభ / హైదరాబాద్ :** గత పదేళ్లల్లో రాష్ట్రం తెచ్చుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయాం అని..మేము వచ్చాక ఆ లక్ష్యాలను చేరుకుంటున్నామన్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో రావుస్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంవారు సివిల్స్ సాధించేలా రావుస్ అకాడమీ ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి ఏపీలో ఉన్నప్పుడు యూపీఎస్సీ కి సెలెక్ట్ అయ్యేవారు ఎక్కువగా ఉండేవారన్నారు. యూపీఎస్సీ ఫలితాల్లో మూడో ప్లేస్ లో ఉండేవారు ఇప్పుడు ఎక్కడో ఉన్నారని తెలిపారు. మన రాష్ట్రంలో చదివే వాళ్లు ఎక్కువగానే ఉన్న ఇన్ని రోజులు ఎంకరేజ్ చేసే వారు లేరన్నారు. గతంలో తెలుగు వాళ్లు సివిల్స్ సర్వీసెస్ లో అధికంగా ఉండి దేశంలో విధానపరమైన నిర్ణయాల్లో కీలకంగా ఉండేవారన్నారు.మన దగ్గర నుంచి సివిల్ సర్వెంట్స్ అధికంగా ఉంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్స్ సాధించాలనే విద్యార్థులను ఎంకరేజ్ చేస్తుందని అన్నారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ పాస్ అయిన వారికి మా ఎనర్జీ శాఖ నుంచి మెయిన్స్ కోసం ప్రిపేర్ అవ్వడానికి లక్ష రూపాయలు ఇచ్చామన్నారు. మెయిన్స్ పాస్ అయి ఇంటర్వ్యూకీ వెళ్లే వారికి కూడా లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మన ప్రాంతం విద్యార్థులు దేశ వ్యాప్తంగా విధానపరమైన నిర్ణయాల్లో కీలకం కావాలన్నారు. రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం.. అందుకే పోరాటం చేశాం.. పోరాటం నుంచి వచ్చిందే మన రాష్ట్రం అని తెలిపారు. గత పదేళ్లల్లో రాష్ట్రం తెచ్చుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయాం అని తెలిపారు. మేము వచ్చాక ఆ లక్ష్యాలను చేరుకుంటున్నామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేసాం.. పేపర్ లీక్ వంటివి మా ప్రభుత్వంలో లేవని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి మేము పని చేస్తున్నామని అన్నారు.

## తెలంగాణలో రెండో రోజు సమగ్ర కుటుంబ సర్వే.. ఎల్లుండి నుంచి వివరాల నమోదు..



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే రెండో రోజు కొనసాగుతుంది. తొలిరోజు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అధికారులు అంటించినున్నారు. ఇవాళ, రేపు కూడా ఇళ్లకు స్టిక్కరింగ్ వేయనున్నారు.ఎల్లుండి (9వ తేదీ) నుంచి కుల గణన సర్వే ప్రారంభం కానుంది. 60 రోజుల్లో కులగణన సర్వే పూర్తి చేయాలని టార్గెట్ చేయాలని అధికారులు భావిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజు ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 9న ప్రారంభించి నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా ఇంటి నెంబరు, అందులో నివసిస్తున్న యజమాని పేరు నమోదు ప్రక్రియ సాగింది. ఇందులో ఒక్కో గానకు 150 నుంచి 175 ఇళ్లు కేటాయించి శుక్రవారం వరకు వివరాలు నమోదు చేయనున్నారు. అప్పటికి రాష్ట్రంలోని మొత్తం ఇళ్లు, వాటిలో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య జాబితాను సిద్ధం చేస్తారు. ఆపై వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.ఈ సమాచారం ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులందరి పూర్తి వివరాలను సేకరించి నమోదు చేస్తున్నారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక






# ఒకే చోట చిరు, నాగ్, మహేశ్.. అభిమానులకు కను'విందు'!

తెరపైనే కాదు తెర వెనుక ఏ ఇద్దరు స్టార్ హీరోలు ఒకే చోట కనిపించినా సినీ ప్రియులకు అమితానందం. అలాంటిది ముగ్గురు అగ్ర కథానాయకులు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే నెట్టింట సందడే సందడి.ప్రస్తుతం టాలీవుడ్ హీరోలకు సంబంధించిన ఫొటో ఒకటి వైరల్ అవుతోంది. అదే.. చిరంజీవి , నాగార్జున, మహేశ్‌బాబు తదితరులు కలిసి దిగిన ఫొటో. అందులో వారంతా డైనింగ్ టేబుల్ వద్ద కూర్చొని కనిపించారు. ఓ వ్యాపారవేత్త పుట్టినరోజు వేడుకలో వారంతా మీట్ అయినట్టు సమాచారం. మాల్దీవులు అందుకు వేదికగా నిలిచిందని తెలిసింది.షూటింగ్స్‌తో ఫుల్ బిజీగా ఉన్న ఈ హీరోలు కాస్త విరామం ఇచ్చి, ఇలా సరదాగా గడిపారు. చిరంజీవి 'విశ్వంభర'లో నటిస్తున్నారు. సోషియో ఫాంటసీ నేపథ్య కథతో దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న చిత్రమిది. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదల చేయాలని భావించినా.. అదే సమయానికి 'గేమ్ ఛేంజర్' (రామ్‌చరణ్ హీరో) వస్తుండడంతో చిత్ర బృందం వాయిదా వేసింది. నాగార్జున 'కుబేర', 'కూలీ' సినిమాల్లో నటిస్తున్నారు. శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న 'కుబేర'లో ధనుష్ మరో హీరో. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ రూపొందిస్తున్న 'కూలీ'లో సైమన్‌గా అలరించనున్నారు నాగార్జున. రాజమౌళి దర్శకత్వంలో నటించనున్న (వర్కింగ్ టైటిల్) కోసం సన్నద్ధమవుతున్నారు మహేశ్‌బాబు.

# విడాకుల రూమర్స్ వేళ.. అభిషేక్-ఐశ్వర్యలపై వైరలవుతోన్న వార్త



గతకొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్ -ఐశ్వర్యల పేర్లు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారని నెట్టింట రకరకాల రూమర్స్ వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఓ వార్త వారి అభిమానులకు ఆనందాన్నిస్తోంది. ఈ ఇద్దరూ కలిసి సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్టార్ డైరెక్టర్ మణిరత్నం వీరిద్దరితో సినిమా తీయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో అభిషేక్–ఐశ్వర్యలు కలిసి చాలా సినిమాలు చేశారు. వాటిలో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'గురు' ప్రత్యేకమైనది. వీరి వివాహానికి కొన్ని రోజుల ముందు ఈ సినిమా విడుదలై ఆకట్టుకుంది. అందులో వీరి కెమిస్ట్రీ అందరినీ కట్టిపడేసింది.ఇక మణిరత్నం అంటే వీరిద్దరికీ ఎంతో గౌరవం. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా అభిషేక్, ఐశ్వర్యలు వెల్లడిస్తూనే ఉంటారు. మణిరత్నం దర్శకత్వంలో పనిచేయాలని అందరూ కోరుకుంటారని.. ఆయన సినిమాల్లో నటించే అవకాశం రావడం తన అదృష్టమని అభిషేక్ ఓ సందర్భంలో అన్నారు. 'తిరువర్, గురు, రావణ్, పొన్నియిన్ సెల్వన్.. వంటి గొప్ప సినిమాల్లో మణిరత్నం నాకు అవకాశం కల్పించారు. ఆయన నాకు గురువు' అని ఐశ్వర్య ఎన్నోసార్లు చెప్పారు. ఇప్పుడు మణిరత్నం అడిగితే ఈ స్టార్‌లు ఇద్దరూ కాదనరని.. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లాలని అభిమానులు కోరుకుంటున్నారు.మా ఫ్యామిలీ హెడ్ మాస్టర్ చిరంజీవే..: వరుణ్‌తేజ్ ఐశ్వర్య – అభిషేక్ విడాకులు తీసుకోనున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల జరిగిన 'పారిస్ ఫ్యాషన్ వీక్' వేదికగా పరోక్షంగా ఆ వార్తలకు ఐశ్వర్య చెక్ పెట్టారు. వెడ్డింగ్ రింగ్ ధరించి ఈవెంట్‌కు హాజరయ్యారు. అలాగే ముంబయిలోని అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక వేడుకలో అమితాబ్, అభిషేక్, ఐశ్వర్యలు సందడి చేశారు. అయినప్పటికీ కొన్ని రోజులుగా ఈ ప్రచారం జరుగుతుండడం గమనార్హం.




## కమల్‌హాసన్ బర్త్‌డే స్పెషల్ వచ్చేసింది..

# 'థగ్ లైఫ్' స్పెషల్ టీజర్ చూశారా

కమల్‌హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందుతోంది.ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఎన్నో రోజుల నుంచి అభిమానులు ఎదురుచూస్తున్నారు. నేడు ఈ మల్టీ టాలెంటెడ్ హీరో బర్త్‌డే సందర్భంగా టీమ్ అప్‌డేట్ ఇచ్చింది. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ టీజర్ విడుదల చేసింది. వచ్చే ఏడాది జూన్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపింది.సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా 'థగ్ లైఫ్'సిద్ధమవుతోంది. 'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ – మణిరత్నం కాంబోలో 36 సంవత్సరాల తర్వాత వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్రిష కథానాయిక. మలయాళ నటుడు జోజు జార్జ్‌తో పాటు హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు.



# సినిమాల్లో ఛాన్సుల కోసం నన్ను నేను అమ్ముకోను

హీరోయిన్ రెజీనా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి దాదాపు దశాబ్ద కాలం పూర్తవుతూనే ఉంది. ఇంకా తన నటనను కొనసాగిస్తూనే ఉంది ఈ చెన్నై బ్యూటీ.ఈ అమ్మడు ఒక్క తెలుగుకే పరిమితం కాకుండా తమిళ, హిందీ భాషల్లో కూడా నటిస్తోంది. తలా అజిత్ తో విదాముయార్చితో పాటు.. తెలుగులో గోపీచంద్ మలినేని జాత్.. హిందీలో సెక్షన్ 108లో సన్నీ డియోల్, నవాజుద్దీన్ సిద్ధిఖీలతో కలిసి నటిస్తోంది.అజిత్ కుమార్ చిత్రం విదాముయార్చి త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. బాలీవుడ్‌లోను నటిస్తోంది. రెజీనా అన్ని భాషల గురించి ఇంటర్వ్యూల్లో తన అనుభవాలను బయటపెడుతుంది. ఇటీవల సౌత్, హిందీ చిత్ర పరిశ్రమల మధ్య సారూప్యతలు, తేడాల గురించి వివరిస్తోంది. ఒక కళాకారుడు లేదా కళాకారిణి బాలీవుడ్‌లోకి ప్రవేశించినప్పుడు ఎదుర్కొనే సవాళ్ల గురించి ఇటీవల ఆమె ఓ మీడియాతో మాట్లాడింది.రెజీనా ఉత్తరాదిన పని చేయాలని భావించినప్పుడు, ముంబైకి వెళ్లి నెట్‌వర్కింగ్ ఈవెంట్లకు హాజరు కావాలని ఆమెకు ఎవరో సలహా ఇచ్చారట. దక్షిణాదిలో ఈ కాన్సెప్ట్ పరిచయం లేనిది..ఇక్కడ కాస్టింగ్ ఏజెంట్లు చాలా అరుదుగా ఉంటారు. దక్షిణాదిన నెట్‌వర్కింగ్ పీఆర్వోలు, మేనేజర్‌లే నిర్వహిస్తారు.హిందీ సినిమా చాలా పోటీ వాతావరణంలో ఉంటుందని తరచుగా స్వీయ ప్రచారానికి ప్రాధాన్యత కలిగి ఉంటుందని రెజీనా చెప్పుకొచ్చింది. నేను పని కోసం నన్ను నేను అమ్ముకునే లేదా ఏదో లాబీయింగ్ చేసే వ్యక్తిని కాదు.కానీ నేను దీన్ని చేయకపోతే అక్కడ అవకాశాన్ని పొందలేనని గ్రహించాను!అంటూ చెప్పింది.వాస్తవానికి ఇండస్ట్రీలో హీరోహీరోయిన్లు ఎవరైనా యాక్టివ్ గా ఉండాలి.కానీ బలవంతంగా నెట్‌వర్కింగ్‌తో యాక్టివ్‌గా ఉండటాన్ని అసౌకర్యంగా భావించింది.తన తోటివారిలాగా దూకుడుగా ఉండలేనని రెజీనా పేర్కొంది.

# టెస్టుల్లో పునరాగమనంపై స్పందించిన సూర్యకుమార్ యాదవ్



భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో పునరాగమనం చేస్తాడని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుదీర్ఘ ఫార్మాట్‌లో తన రీ ఎంట్రీపై సూర్యకుమార్ స్పందించాడు.ఈ విషయంలో తాను తొందరపడటం లేదని, దానికి అవసరమైన సమయాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. ప్రస్తుతం సూర్య సౌతాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాడు. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభంకానున్న సందర్భంగా సూర్యకుమార్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను భారత్ 0–3తో కోల్పోవడంతో రోహిత్ శర్మపై ఒత్తిడి ఉంటుందా అని సూర్యకుమార్‌ను ప్రశ్నించగా అతడు ఈ విధంగా సమాధానమిచ్చాడు. "క్రీడల్లో గెలుపు ఓటములు సహజం. గెలవడం కోసం అందరూ కష్టపడతారు. కొన్నిసార్లు గెలుస్తాం. మరికొన్ని సార్లు ఓడతాం. జీవితంలో సమతుల్యత అనేది ముఖ్యమైంది. ఈ విషయంలో నేను రోహిత్ భాయ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. విజయాలు సాధించినా, అపజయాలు ఎదురైనా అతని క్యారెక్టర్‌లో మార్పును ఎన్నడూ చూడలేదు. అతను ఒక ఆటగాడిగా, నాయకుడిగా ఎదగడం నేను చూశాను" అని సూర్య పేర్కొన్నాడు.

**ఆటగాళ్లు ఏం ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవాలి**

నాయకుడిగా, నా బ్యాటింగ్ శైలి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. నేను కెప్టెన్‌గా దూకుడుగా ఉండలేను. కానీ, మన చుట్టూ ఏం జరుగుతుందో అర్థం చేసుకోవాలి. మా ఆటగాళ్లు ఏం ఆలోచిస్తున్నారో అర్థం చేసుకుంటాను. ప్రతి ఒక్కరికి వద్ద నైపుణ్యాలుంటాయి. వారు తమ సత్తా నిరూపించుకోవాలనుకుంటారు. వారికి స్వేచ్ఛ ఇవ్వాలి. మైదానం వెలుపల ప్లేయర్లతో చాలా సమయం గడుపుతాను. వారి బలబలాలను అంచనా వేస్తా. ఒత్తిడి, క్లిష్ట సమయాల్లో వారు జట్టుకు ఎలా ఉపయోగపడతారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాను. టెస్టుల్లో పునరాగమనం సమయం వచ్చినప్పుడు అది దానంతటదే జరుగుతుంది. నేను అన్ని దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆడుతున్నా. అది రెడ్ బాల్ లేదా వైట్ బాల్ క్రికెట్ ఏదైనా కావొచ్చు" అని సూర్యకుమార్ వివరించాడు.

# డబ్ల్యూపీఎల్ 2025 రిటెన్షన్.. ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుందంటే?




మహిళల ప్రీమియర్ లీగ్ (WPL) మూడో సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. అంతకంటే ముందు వేలం నిర్వహించనున్నారు. దీంతో ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి నవంబర్ 7 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఇచ్చారు.ఆ గడువు ముగియడంతో ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుంది, ఎవరిని వదిలేసింది అనే వివరాలను వెల్లడించారు. వేలంలో ఒక్కో ఫ్రాంఛైజీ రూ.15 కోట్లు ఖర్చు పెట్టడానికి అనుమతి ఇచ్చారు. వేలం ఎప్పుడు నిర్వహిస్తారనేది ఇంకా ప్రకటించలేదు. ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుందంటే..

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

స్మృతి మంధాన, ఎస్ మేఘన, రిచా ఘోష్, ఎలీస్ పెర్రీ, జార్జియా వేర్‌హామ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభనా, సోఫీ డివైన్, రేణుకా సింగ్, సోఫీ మోలినెక్స్, ఏక్తా బిష్త్, కేట్ క్రాస్, కనికా అహుజా, డాని–వ్యాట్ (యూపీ వారియర్స్ నుంచి ట్రేడ్).

**ముంబయి ఇండియన్స్**

అమన్‌జోత్ కౌర్, అమేలియా కెర్, క్లో ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), హేలీ మాథ్యూస్, జింతిమణి కలిత, నాట్ సివర్, పూజా వస్త్రాకర్, సైకా ఇషాక్, యాస్తికా భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, ఎస్ సజన, అమన్‌దీప్ కౌర్, కీర్తన బాలకృష్ణన్.

**దిల్లీ క్యాపిటల్స్**

అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జోనాస్సెన్, మారిజెన్ కాప్, మెగ్ లానింగ్ (కెప్టెన్), మిన్ను మణి, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.


**యూపీ వారియర్స్**

అలిస్సా హీలీ, అంజలి శర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, చమరి ఆటపట్టు, రాజేశ్వరి గైక్వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎకిల్‌స్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్, తహ్లియా మెక్‌గ్రాత్, వృందా దినేష్, పూనమ్ ఖేమ్నార్, సైమా ఠాకూర్, గౌహెర్ సుల్తానా.

**గుజరాత్ జెయింట్స్**

ఆష్లీ గార్డ్‌నర్, బెత్ మూనీ, దయాళన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, మేఘనా సింగ్, కష్వీ గౌతమ్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, సయాలీ సత్‌గారే

# సఫారీలతో నాలుగు టీ20లు.. ఫోకస్ అంతా సంజు శాంసన్‌పైనే: అనిల్ కుంబ్లే



నాలుగు టీ20 మ్యాచ్‌ల సిరీస్ కోసం టీమ్ఇండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది.నవంబర్ 8న డర్బన్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది.ఈ సిరీస్‌లో ఫోకస్ అంతా సంజు శాంసన్ పైనే ఉంటుందని భారత మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. సంజు నిలకడగా రాణించకపోవడమే అందుకు కారణమని కుంబ్లే తెలిపాడు. దాదాపు పదేళ్ల క్రితం భారత జట్టులోకి వచ్చిన శాంసన్ ఇప్పటికీ తన స్థానాన్ని పదిలం చేసుకోలేదు. నిలకడ లేమి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో సంజు విఫలమయ్యాడు. దీంతో అతడిని కొన్నిసార్లు తుది జట్టు నుంచి తప్పించడం లేదా జట్టులోకి తీసుకోకపోవడం చేశారు. అయితే, ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20లో మాత్రం శాంసన్ సెంచరీ బాదాడు. ఇప్పుడు అతను సఫారీలతో టీ20 సిరీస్‌కు ప్రధాన వికెట్‌కీపర్‌గా ఎంపికయ్యాడు."సంజు శాంసన్‌ను జట్టులో పర్మినెంట్‌గా ఉంచడం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. బంగ్లాదేశ్‌పై చేసిన సెంచరీ అతనికి చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. శాంసన్ సామర్థ్యం మనకు తెలుసు. అతను క్లాస్ ప్లేయర్. ఆటలో స్థిరత్వం కొంచెం లోపించింది. భారత సెలక్టర్లు దానిని దృష్టిలో ఉంచుకుంటారని కచ్చితంగా అనుకుంటున్నాను. శాంసన్‌ను ఓపెనర్‌గా లేక తర్వాతి మూడు స్థానాల్లో ఎక్కడ ఆడించినా రాణిస్తాడని నమ్ముతున్నాను. క్రీజులో లోపలికి జరిగి బ్యాక్‌ఫుట్‌పై బలంగా నిలబడి షాట్లు కొట్టగలడు. ఫాస్ట్ బౌలర్ల బౌలింగ్‌లో కాస్త సమయం తీసుకునే ఆడతాడు. స్పిన్నర్లపై మాత్రం బలమైన షాట్లతో విరుచుకుపడతాడు. దక్షిణాఫ్రికాలోని పరిస్థితుల్లో అతను నాలుగు మ్యాచ్‌ల్లో ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది" అని అనిల్ కుంబ్లే వివరించాడు.

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| శుక్రవారం 08 నవంబర్ - 2024 || పేజీలు : 4

# ఉచిత చేప పిల్లల పంపిణీ

- మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసమే ఉచిత చేప పిల్లల పంపిణీ.
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.





**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ నవంబర్ 7 :** కొండమల్లెపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకుల చెరువు వద్ద మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. అనంతరం ఎమ్మెల్యే ను మత్స్యశాఖ అధికారులు,సొసైటీ డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకం పై ప్రభుత్వం దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు పోతుందన్నారు.భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయ్యిందన్నారు. ఆలస్యం అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు.మీ అందరి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మీరందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మత్స్యకారులను కోరారు.గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరు-స్తుందన్నారు.అనంతరం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని,ఇంటి యజమానికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్,మాజి వైస్ ఎంపీపీ కాశర్ల వేంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కోరేట్ల మాజి సర్పంచ్ దొండేటి మల్లా రెడ్డి,పాప నాయక్ ,సొసైటీ డైరెక్టర్లు లక్ష్మి, శ్రీనివాస్, హన్మ నాయక్, హెమ్ల నాయక్, కేతావత్ రమేష్ నాయక్,గడ్డం వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్,జిల్లా అధికారి ఎం.చరిత, అభివృద్ధి అధికారి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు ప్రజలు, అధికారులకు సహకరించాలి

## - కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ శాసనసభ న్యూస్ (నవంబర్ 7) :** నార్సింగ్ మున్సిపాలిటీ కోకాపేటలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ నారాయణ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోకాపేటలో అపార్ట్మెంట్ లో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ ను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి,వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్‌కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఆర్థిక, సామాజిక,రాజకీయ, విద్య, ఉపాధి,కులవివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ అన్నారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు.ఆయా ఇళ్లను సందర్శించి ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట నార్సింగ్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ నవంబర్ 7 :** కొండమల్లేపల్లి మండల పరిధిలోని విజయ లక్ష్మి ఫంక్షన్ హాల్ నల్గొండ రోడ్డు వద్ద జరిగిన ఆదిరాల సుగుణ - రమేష్ కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుక కార్యక్రమంలో పాల్గొని,చిన్నారులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజి ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచులు దొండే ।టి మల్లా రెడ్డి,పాప నాయక్,యువ నాయకులు కేతావత్ రమేష్ నాయక్,సుభాష్ నాయక్, హేమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన, ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 7 :** దేవరకొండ మండల పరిధిలోని తూర్పు పల్లి గ్రామానికి చెందిన కానుగుల అలివేలు - యాదయ్య కుమారుడు వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నాడు కొండమల్లెపల్లి మండల పరిధిలోని హైద్రాబాద్ రోడ్డు కె ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా హాజరయ్యారు

# మాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులుగా కేశగోని రవీందర్ గౌడ్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** గురువారం మాల్ మార్కెట్ యార్డ్ సభ్యుల సమక్షంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. నూతన మాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులుగా సాయి రెడ్డి గూడెం సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారందరిని శాలువాలతో సన్మానించి అభినందించడం జరిగింది.

# రెండవ రోజు కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



**చండూరు నవంబర్ 7 (శాసనసభ న్యూస్) :** చుండూర్ పురపాలక పరిధిలో అన్ని వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ అందించే స్టిక్కరింగ్ గురువారం రెండో రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి మునీర్ ఆలీ, వార్డు ఆఫీసర్ పి యాదయ్య, ఎస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు



**చండూరు నవంబర్ 7(శాసనసభ న్యూస్):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహంకాళి దాస్ ని గురువారం శాలువాతో సన్మానించిన రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్, చండూర్ పట్టణ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో సుధాకర్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం

**- భూక్యా జీవన్ నాయక్.**



**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో, బానోతు లక్ష్మణ్ నాయక్ నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం బాధిత కుటుంబసభ్యులకు భూక్య జీవన్ నాయక్ తో కలిసి గ్రామ శాఖ అధ్యక్షులు, బానోత్ రాణి ప్రవీణ్ లకు సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బానోతూ ఈర్య, బానోతూ శ్రీను, బానోతూ సురేష్, బానోతూ లాలు, భూక్యా సుధీర్, గుగులోతు బాసు, తదితరులు ఉన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ మరియు మరికొన్ని కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసమే ఉచిత చేప పిల్లల పంపిణీ







**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ నవంబర్ 7 :** కొండమాల్లెపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకాల చెరువు వద్ద మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఎమ్మెల్యే గారిని మత్స్యశాఖ అధికారులు మరియు సొసైటీ డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.

◇ మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకం పై ప్రభుత్వం దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు అన్నారు.

◇ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.

◇ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

◇ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.

◇ భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయ్యింది అన్నారు. ఆలస్యం అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

◇ మీ అందరి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మీరందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మత్స్యకారులను కోరారు.

◇ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు.

◇ అనంతరం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని,ఇంటి యజమానికి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,**PACs** చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్,మాజి వైస్ ఎంపీపీ కాశర్ల వేంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కోరేట్ల మాజి సర్పంచ్ దొండేటి మల్లా రెడ్డి,పాప నాయక్ ,సొసైటీ డైరెక్టర్లు లక్ష్మి, శ్రీనివాస్, హన్మ నాయక్, హెమ్లు నాయక్, కేతావత్ రమేష్ నాయక్,గడ్డం వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్,జిల్లా అధికారి **M.**చారిత, అభివృద్ధి అధికారి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన నూతన పట్టు వస్త్రాలంకలణ వేడుకలు



**చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్):** చండూర్ లోని భారత్ చంద్ర గార్డెన్ లో అంగడి పేట గ్రామానికి చెందిన ఇర్గి చరణ్ కూతురి, కుమారుల నూతన పట్టు వస్త్రాలంకలణ వేడుకలో పాల్గొన్ని చిన్నారులని ఆశీర్వదించిన కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ , కాంగ్రెస్ పార్టీ చండూర్ మున్సిపల్ నాయకులు ఇరిగి వెంకటేష్.

# రెండోవ రోజు జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



**చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్):** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయితీ లోని సమగ్ర ఇంటి%శీ%టి కుటుంబ సర్వే రెండోవ రోజు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నుమేనేటర్ ప్రమీల, సిబ్బంది ఇరిగి ఎల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకంటి బిక్షమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం - చైర్ పర్సన్

**చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్):** గురువారం రోజున చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ కి చెందిన (మున్సిపాలిటీ కార్మికుడు ) బొమ్మకంటి బిక్షమయ్య ఇటీవల మృతి చెందిన సందర్భంగా కుటుంబాని పరామర్శించిన చండూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ఆర్థిక సహాయంగా తన సొంతగా ఒక లక్ష రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, సంగెపు సురేష్,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సంస్థాన్ లో హై టెన్షన్ వైర్ల మార్కింగ్ కలకలం

**చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్):** నారాయణపురం మండల కేంద్రంలోని గుడిమల్కాపురం బ్రిడ్జి వద్ద హై టెన్షన్ వైర్ల కోసం అధికారులు వేస్తున్న మార్కింగ్ కలకలం రేపుతుంది .ఇప్పటికే నారాయణపురం మండలంలోని రైతులు త్రిబుల్ ఆర్, స్పీడ్ ట్రైన్, గ్యాప్ పైప్ లైన్ కోసం రైతులు భూములు కోల్పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఏ క్షణాన ఎవరి భూమి కోల్పోతామో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.



# కుల గణన సర్వే మాదిగ జాతికి వరంలాంటిది

**చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చండూర్ మున్సిపల్ అధ్యక్షుడు ఇర్గి శంకర్ మాట్లాడుతూ ముప్పై ఏండ్లుగా మనం మన జాతికి రిజర్వేషన్ లల్లో సరైన వాటాలు దక్కక మనం చేసుకోలేక సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయంగా నష్టపోయిన్నారు. ఇక వద్దు 6 నవంబర్ 2024 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అభివృద్ధిని చెయ్యడానికి ఇంటింటికి తిరిగి కుల గణన సర్వే తెలంగాణ రాష్ట్రం అంతట చేపడుతున్న తరుణంలో మనం మన జాతి బిడ్డలను చైతన్య పరిచే అవసరం ఉందని, మాదిగ జాతి బిడ్డలందరూ కుల గణన ధ్రువీకరణ పత్రంపై తప్పకుండా (మాదిగ) అని మాత్రమే రాయించాలని, గతంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎస్సీ, హరిజన అని మాత్రమే రాయడం-రాయించడం జరిగిందని, జాతి మనుగడకు ప్రమాదం ఉందని మనం ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు ప్రస్తుతం జనాభా ప్రకారం ఎస్సి వర్గీకరణ చెయ్యాల్సిన అవసరం ఉందని, మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నదని తెలిసినా, మాదిగ కుల గణన ఖచ్చితంగా తెలియాల్సిన అవసరం ఉందని,ప్రభుత్వం చేసే ఈ కుల గణన పైన రేపటి మన పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉందని, కులం పేరు చివర మాదిగ అని రాయించాలని అన్నారు.



# నెక్కొండ పోలీస్ స్టేషనను తనిఖీ చేసిన డీసీపీ రవీందర్

**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. కౌంటర్ లోని ఫిర్యాదులను చూసి, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్, ప్రాసెస్ అప్లికేషన్లను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ కు వచ్చేవారితో మర్యాదగా మెలగాలన్నారు. గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించి డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు ఆవశ్యకత గురించి ప్రజలకు వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ కు సంబంధించిన తదితర వివరాలను స్థానిక ఎస్సై మహేందర్ డిసిపి రవీందర్ కు వెల్లడించారు.




# మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : పొట్ట మురళి మాదిగ

**దేవరకొండ నవంబర్ 07 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రం స్వాగతిస్తుందని మాయ మాటలు చెప్పి ఇప్పటివరకు వర్గీకరణ గురించి ఉత్తర్వులు జారీ చేయకపోవడం సిగ్గుచేటు అదే విధంగా నిన్నమన్న జరిగిన ప్రభుత్వ ఉద్యోగాలలో జీవో 55 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి కొత్త జీవో 29 ప్రకారం ఉద్యోగాలను ఇవ్వడం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరిగిందని రిజర్వేషన్ ప్రకారం మాదిగలకు రావలసిన ఉద్యోగాలు రాకుండ మాదిగ జాతికి అన్యాయం చేయడం జరిగింది అని పొట్ట మురళి మాదిగ ఎమ్మార్పిఎస్ తెలంగాణ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే నా జాతి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అందుగుల సైదులు మాదిగ చందంపేట మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ దేవరకొండ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్లా ప్రశాంత్ రత్నయ్య లక్ష్మణ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు



# ఎర్రజెండా లేని పోరాటాలు లేవు

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాలడుగు నాగార్జున

**మర్రిగూడ,చండూర్ నవంబర్ 7 (శాసనసభ న్యూస్) :** సిపిఐ(ఎం) మర్రిగూడ మండలంలో 8వ మహాసభ కామ్రేడ్ నీలకంఠ రాములు, దామేర లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నిరంతరం కష్టజీవుల పక్షాన విద్యార్థులు యువకులు మహిళలు దళితులు గిరిజనులు మైనార్టీల హక్కుల సాధనకై నిత్యం పోరాడుతుంది ఎర్రజెండా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం సిపిఎం అండగా నిలుస్తుందని పట్టణ ప్రజలపై ఆస్తితో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆందోళన చేసింది సిపిఐ(ఎం) అని అన్నారు. స్థానిక సంస్థల సంస్థలకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్తుంది ఎర్రజెండాని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నికరంగా అభివృద్ధితో పాటు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ సిపిఐ(ఎం) ముందుకు వెళుందని అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంల కాకుండా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు చేసిన మిగిలిన వాగ్దానాలను కూడా అమలు చేయాలి అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పోరాటాలు చేస్తుంది ఎర్రజెండా అని అన్నారు. పంటలకు మద్దతు ధర రాక చేసిన అప్పులు తీరక రైతాంగం ఆత్మహత్యలకు నేటికీ పాల్పడుతున్నారని అన్నారు రెండు లక్షల రుణమాఫీ అరుణ్ వారందరికీ అమలు చేయాలని రైతుకు భరోసా నిధులు విడుదల చేయాలని రైతు బీమా వర్తింపచేయాలని కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు 12,000 మహిళలకు 25000 చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్లకు అధిక నిధులు కేటాయించాలని అన్నారు.ఇప్పటికైనా సర్వే అనంతరం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిర మైండ్లు అందరికి వచ్చేలా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బోట్ట శివకుమార్, మండల కమిటీ సభ్యుడు నీలకంఠ రాములు, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, గడగూటి వెంకటయ్య, దామేర లక్ష్మమ్మ, సలవోజు రామలింగా చారి,మల్ రెడ్డి, నరసింహారెడ్డి, నారోజు అంజచారి, నారోజు అలివేలు, తదితరులు పాల్గొన్నారు.




# సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రిక ఆవిష్కరణ

## కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ రవి కుమార్.

**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంపొందించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడపత్రికను ఏసీపీ కిరణ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులు ఇలాంటి సృజనాత్మక పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జయుడు, జన విజ్ఞాన వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శోభ కుటుంబానికి చేదోడు,వాదోడుగా ఉంటాం

## యాచారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ కందనమోని శోభ కుటుంబానికి ఆర్థిక సాయం

**యాచారం శాసనసభ న్యూస్( నవంబర్ 07) :** కందనమోని శోభ కుటుంబ సభ్యులకు చేదోడు, వాదోడుగా ఉంటానని ఉంటామని యాచారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన మత్స్యకారుల కుటుంబానికి చెందిన కందనమోని మున్నయ్య భార్య కంధనమోని శోభ మ-రణించింది. గురువారం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ వంతుగా ఆ కుటుంబానికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....శోభ మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతావాదులు ఆదుకోవాల్సిన



అవసరం ఉందన్నారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారికి తమ వంతుగా అండగా నిలుస్తానని తెలిపారు. పేదరికంలో పుట్టిన కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. శోభ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దీంతో బట్టు శ్రీనివాస్ చర్య పట్ల గ్రామంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, చెలమణి బాలకృష్ణ, రాజు యాదవ్, రవి ముదిరాజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు

**యాచారం శాసనసభ న్యూస్,( నవంబర్0 7 ) :** దీపావళి పండుగను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం తెలంగాణ ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తప్పకుండా ప్రభుత్వం నెరవేర్చేందుకు సిద్దంగా ఉ ందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, ఉద్యమనాయకులు బోసుపల్లి వీరేష్, విష్ణువర్ధన్, కారింగులా నరేందర్ గౌడ్, శ్యామల, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- శిథిలావస్థలో ఉన్న వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్
- పలు ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శన

**యాచారం శాసనసభ న్యూస్ (, నవంబర్ 07) :** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పలు పాఠశాలలో త్రాగే నీరు, బాత్ రూమ్ సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని అన్నారు. మరికొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలలు శీథిలావస్థలో ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయడమే కాకుండా అవసరమైన చోట నూతన భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఫిల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో మన ఊరు మన బడి కింద కాంట్రాక్టర్ నూతన భవనం కట్టి బిల్లులు



విడుదల కాకపోవడం వల్ల ఆ నిర్మాణం మధ్యలోనే ఆగిందని అన్నారు. వెంటనే బకాయి బిల్లును విడుదల చేసి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వారంలోపు మండలంలోని పాఠశాలల సమస్యలపై అధికారులు స్పందించకపోతే మండల విద్యాధికారి కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

- డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి
- చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి
- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అల్లంపల్లి జంగయ్య
- మాల్ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు

**యాచారం శాసనసభ న్యూస్ (, నవంబర్ 07 ) :** డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అల్లంపల్లి జంగయ్య అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలో ఉన్న వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్,గంజాయి మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సదస్సుకు డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆల్లంపల్లి జంగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...దేశ భవిష్యత్ నేటి విద్యార్థి, యువతపై ఆధారపడి ఉందని అన్నారు. విద్యార్థుల మేధస్సు, ఆలోచనలు సమాజం అభివృద్ధి వైపు ఉండే విధంగా చదువులు కొనసాగాలని తెలిపారు. సమాజంలో విద్యార్థులు, యువత చెడు మార్గం వైపు వ్యసనాలకు బానిస అవుతున్న పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదం అన్నారు. వాటికి



అలవాటు పడిన వారు తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్దులు మంచి లక్షణాలను అలవర్చుకొని విజ్ఞాన వంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నతంగా చదివి మంచి పేరును సంపాదించుకోవాలని సూచించారు. మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలను అధ్యయనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి తరంగ్, మాల్ సెంటర్ నాయకులు విప్లవ్ కుమార్, రమేష్, అజయ్, వెంకటేశ్వర కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేష్, కృష్ణ, వెంకటేష్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన సర్వేలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

## - జిల్లా బీసీ యువజనసంఘం అధ్యక్షుడు తండ రాజు గౌడ్.

**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి (నవంబర్ 7) :** రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక మైనటువంటి నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేపడుతుంటే బీసీ కులగణను తెలంగాణ రాష్ట్రంలో రాజకీయపార్టీలుగా చలామణి అవుతున్న టువంటి బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలు మద్దతు ఇవ్వకపోగా బీసీ కులగణనను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు తండ రాజు గౌడ్



అన్నారు. బీసీ ప్రజలను జెండాలను మోయించి దండాలు పెట్టించుకొని జేజేలు కొట్టించుకొని ఇవాళ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిందంటే గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నదంటే దానికి కారణం బీసీలు కాదా అని అన్నారు. మా భుజస్కందాల పైన మీ జెండాలను మోస్తే మాపైన ప్రేమను కనపరచకుండా ఇవాళ బీసీ కులగణనను అడ్డుకునే ప్రయత్నం సిగ్గు సిగ్గుచేటని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణను చేపడుతుంటే గతంలో బి ఆర్ఎస్ పార్టీ చేసినటువంటి కుటుంబ సర్వే ఎక్కడికి పోయిందన్నారు. ఈసర్వే అంతా వట్టిదే అని బిజెపి నాయకులు అంటున్నారు. బి ఆర్ఎస్ నాయకులు ఏమో బీసీ కులగణనకు సహకరించొద్దని మాట్లాడుతున్నారు. బీసీ కులగణనకు సహకరించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదని దీన్ని మార్చుకోవాలని, బిజెపి ,బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.గత 30 సంవత్సరాలుగా బీసీ కుల గణన చేపట్టాలని, బీసీ నాయకులు బీసీనినాదాన్ని భుజస్కందాల పైన వేసుకొని ప్రజల బ్రతుకులు మారాలని బీసీలు రాజకీయంగా ,ఆర్థికంగా, విద్యా పరంగా ,సామాజికపరంగా ఎదగాలని అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టినటువంటి వాళ్ళం కనుక మాకు పోరాటాలు కొత్త కాదని, బీసీ సోదరులందరూ కన్నెర్ర చేస్తే మీరు రోడ్లమీద కూడా తిరగలేరని, ఇప్పటికే మీరు చేసిన తప్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సరైన బుద్ధి చెప్పిన మాట వాస్తవమన్నారు.ఇంకా మీకు సిగ్గు లేకుండా మమ్ములను అణిచివేయాలనే ఆలోచన మానుకోవాలన్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తండ రాజు గౌడ్ హెచ్చరించారు. బీసీల సత్తా ఏందో దమ్మేందో ధైర్యం ఏందో బీసీ కులగణన జరిగిన తర్వాత చూపిస్తాం. మావాటా ఏందో మాకు రాకుండా ఇన్నిరోజులు చేసారు. ఇకపైన మీఆటలు కొనసాగవు బీసీ ప్రజలందరూ ఏకమైతామని మాకు అండగా నిలిచినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామన్నారు.ఈ కులగణనకు సహకరి స్తున్నటువ ంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉ పముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు , మంత్రుల అందరికీ తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల పక్షాన బీసీ విద్యార్థుల పక్షాన వరంగల్ జిల్లా బిసి యువజన సంఘం అధ్యక్షుడు తండా రాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.